# ఓయూ రసాయన శాస్త్ర విభాగంపై
# ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి


**అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలి**

- ప్రీడేటెడ్ సెమినార్ నివేదిక జారీ చేశారంటూ ఏఐఎస్ఎఫ్ ఆరోపణలు
- 80 మంది విద్యార్థులకు ఒక న్యాయం.. ఒక్కరికే మరో న్యాయమా?
- వాస్తవాలు వెలికితీయాలని వైస్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి
- నిష్పాక్షిక విచారణ జరపకపోతే ఉద్యమాలు ఉధృతం: ఏఐఎస్ఎఫ్

మెయిన్‌లో



DD9 వార్త
హైదరాబాద్
తెలుగు దినపత్రిక
శుక్రవారం, జూన్ 26, 2026



# ఆయన రూటే సపరేటు

పేరుకే చైర్మెన్ పైసా వసూళ్లలో దిట్టా

- అంతస్తుకు ఓ రేటు.. పెంట్ హౌస్ కు మరో రేటు
- అక్రమ నిర్మాణాల మాటున లక్షల్లో వసూళ్లు
- గొల్లుమంటున్నా నిర్మాణదారులు
- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా నాచారం సర్కిల్

నాచారం సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది.. ఎటువంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల వల్ల టౌన్ ప్లానింగ్ లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి.. అంతస్తుకు ఓ రేటు.. పెంట్ హౌస్ కు మరోరేటు నిర్ణయించి అక్రమ నిర్మాణాల మాటున లక్షల్లో వసూళ్లకు తెగబడు తున్నారు.. సర్కిల్ లో చైర్మెన్ పనిచేస్తున్న నరేష్ అనే వ్యక్తి అక్రమ వసూళ్లలో "ఆయన రూటే సపరేటు అంటూ నిర్మాణదారులు అభివర్ణిస్తున్నారు.. సర్కిల్ పరిధిలో కొన్ని చోట్ల చెరువులు, కుంటలు ఉన్నాయంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు నిరాకరిస్తున్నారు. అయితే ఇదే అదునుగా భావించిన చైర్మెన్ నరేష్ అడిగినంత ముడుపులు ముట్ట జెప్పకుంటే నిర్మాణ దారులను ముప్పు తిప్పలు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతు న్నట్లు భాదితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో

- డీ డీ 9వార్త హైదరాబాద్

## స్థానికత హక్కుల కోసం
# ప్రాణత్యాగానికైనా సిద్ధం

**హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేయాలి**

- ప్రభుత్వం స్పందించకపోతే మేమే పిటిషన్ వేస్తాం
- 4 ఏళ్ల స్థానికత కాదు.. 15 ఏళ్ల ముల్కీ నిబంధనలు కావాలి
- తెలంగాణ హక్కులను కాపాడేందుకు పోరాటం చేస్తాం
- తెలంగాణ రక్షణ సేన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

నాలుగేళ్ల క్రితం ఇచ్చిన తీర్పుకు పూర్తి విరుద్ధంగా తాజా తీర్పు

ఒకే అంశంపై కోర్టు తీర్పులు మారకూడదు



మెయిన్‌లో

## రూ. 107 కోట్లతో
# 4 చెరువుల పునరుద్ధరణ

**భూమి పూజలతో పనులకు శ్రీకారం**



- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభం
- వరదల నియంత్రణే ప్రధాన లక్ష్యం
- భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు
- పూడిక తొలగించి చెరువులకు కొత్త జీవం
- పెద్ద చెరువుల్లో బోటింగ్‌కు ప్రణాళికలు

ఇబ్రహీం, కాముని, భగీరథమ్మ, కాప్రా చెరువుల అభివృద్ధి


మెయిన్‌లో

నాచారం సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది..

ఎటువంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల వల్ల టౌన్ ప్లానింగ్ లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి.. అంతస్తుకు ఓ రేటు.. పెంట్ హౌస్ కు మరోరేటు నిర్ణయించి అక్రమ నిర్మాణాల మాటున లక్షల్లో వసూళ్లకు తెగబడుతున్నారు.. సర్కిల్ లో చైన్మెన్ పనిచేస్తున్న నరేష్ అనే వ్యక్తి అక్రమ వసూళ్లలో "ఆయన రూటే సపరేటు అంటూ నిర్మాణదారులు అభివర్ణిస్తున్నారు.. సర్కిల్ పరిధిలో కొన్ని చోట్ల చెరువులు, కుంటలు ఉన్నాయంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు నిరాకరిస్తున్నారు. అయితే ఇదే అదునుగా భావించిన చైన్మెన్ నరేష్ అడిగినంత ముడుపులు ముట్ట జెప్పకుంటే నిర్మాణ దారులను ముప్పు తిప్పలు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు భాదితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆయన రూటే సపరేటు

## పేరుకే చైన్మెన్ పైసా వసూళ్లలో దిట్టా



దుర్గా నగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో మరో నిర్మాణం

- అంతస్తుకు ఓ రేటు.. పెంట్ హౌస్ కు మరో రేటు
- అక్రమ నిర్మాణాల మాటున లక్షల్లో వసూళ్లు
- గొల్లుమంటున్నా నిర్మాణదారులు
- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా నాచారం సర్కిల్

**- డీడీ 9వార్త హైదరాబాద్**

అక్రమ నిర్మాణాలకు నాచారం సర్కిల్ అడ్డాగా మారింది. సర్కిల్ పరిధిలోని హెచ్. బి కాలనీ, అశోక్ నగర్, మల్లాపూర్, నాచారం, హెచ్. ఎం. టీ నగర్ లలో అంతులేని అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. చెరువులు, కుంటలు, నాలాలు ఉన్నాయంటూ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు జారీ చేయటం లేదు. టౌన్ ప్లానింగ్ లో క్షేత్ర స్థాయిలో పనిచేసే చైన్మెన్లకు ఇది వరంగా మారింది. ముఖ్యంగా హెచ్. ఎం. టీ నగర్ లోని పెద్ద చెరువు వల్ల రాఘవేంద్ర నగర్, ఇందిరా నగర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలోని దుర్గా నగర్ లో పూర్వ కాలంలో చెరువు ఉందంటూ నిర్మాణ అనుమతులు ఇవ్వటంలేదు. దీన్ని ఆసరాగా చేసుకొని టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ గా పనిచేస్తున్న నరేష్ అనే వ్యక్తి అక్రమ వసూళ్లకు ఆధ్యుడుగా నిర్మాణ దారులు పేర్కొంటున్నారు. ఆయన చెప్పిందే రేటు.. లేదంటే వేటే..! అంటూ వారు అభివర్ణిస్తున్నారు.





బాబా నగర్ సంస్కృతీ అపార్ట్మెంట్ ఎదురుగా 100ఫీట్ల రోడ్డు ను ఉల్లంగించి సెట్ బ్యాక్ లు లేకుండా ఉన్న నిర్మాణం



దుర్గా నగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో మరో నిర్మాణం





## కమీషనర్, ఏ సీ పీ లకు ఇవ్వాలంటూ లక్షల్లో వసూళ్లు..

చైన్ మెన్ నరేష్ అక్రమ వసూళ్లకు హద్దేలేకుండా పోతుందని ఏ నోటా విన్న ఇదే మాట వినిపిస్తోంది. కమీషనర్ నిత్యానంద్, ఏ సీ పీ కళ్యాణి రాణి లకు ఇవ్వాలంటూ అక్రమ నిర్మాణాల మాటున లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నట్లు భాదితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బాబా నగర్ సంస్కృతీ అపార్ట్మెంట్ ఎదురుగా 100ఫీట్ల రోడ్డు ను ఉల్లంగించి సెట్ బ్యాక్ లు లేకుండా ఉన్న నిర్మాణం, దుర్గా నగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డు ను ఆక్రమించి 50 గజాల్లో నిర్మాణం, ప్రభుత్వపాఠశాల ఎదురుగా సాగుతున్న అక్రమ నిర్మాణ దారుల నుండి ఒక్కొక్క బిల్డింగ్ కు లక్ష నుండి రెండు లక్షల వరకు వసూళ్లు చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నరేష్ కు అడిగినంత ముడుపులు ముట్ట జెప్పకుంటే టౌన్ ప్లానింగ్ అధికారులతో నోటీసులు ఇప్పిస్తాడని సొమ్ములు ముట్ట జెప్పితే అక్రమ నిర్మాణాలపై ఈగ కూడా వాలనియాడని స్థానికులు పేర్కొంటున్నారు. నరేష్ కనుసన్నల్లో నడుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల సైతం ఒక్క నోటిస్ ఇస్తారు. రెండవ నోటీసు, స్పీకింగ్ ఆడర్ వంటి నోటీసులు ఏమి ఉండవన్నమాట. ఒక్క నోటీసు తో నిర్మాణ దారులను భయ బ్రాంతులకు గురిచేస్తారు. ఎందుకంటే వసూళ్లు చేసిన సొమ్ములో అందరికి వాటాలు వెళ్తాయి కాబట్టి కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు నోరు మెదపకపోవటం బాధితులు, స్థానికుల ఆరోపణలకు బలం చేకూరినట్లోతోంది. ఇప్పటికైనా జోనల్ కమీషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తు, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న చైన్ మెన్ నరేష్ పై బహిరంగ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వపాఠశాల ఎదురుగా సాగుతున్న అక్రమ నిర్మాణం



ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డు ను ఆక్రమించి 50 గజాల్లో నిర్మాణం